తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

పేజీలు : 08 | బుధవారం
18 డిసెంబర్ 2024

Follow :



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణోత్సవ వేడుకలు



### కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్) వనపర్తి నర్సింగయపల్లి స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమైంది. ఈ కళాశాల మొదటగా 1974లో రాణి లక్ష్మీ దేవమ్మ (ఆర్ ఎల్ డి) అనే పేరుతో ఆవిర్భవించింది. 1984వ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలగా మార్చబడి, ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్)నర్సింగయ పల్లి యందు కొనసాగుతుంది. 1974 నుండి 2024 వరకు ఈ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్నది. నాటినుండి నేటి వరకు ఈ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థి డిసెంబర్ 22 అనగా ఆదివారం నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే స్వర్ణోత్సవ వేడుకలకు భారీ ఎత్తున పాల్గొని తమ యొక్క మధుర స్మృతులను గుర్తు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ తెలిపారు.

## ఒకేరోజు 5 ప్రసవాలు

**న్యాల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరుదైన ఘటన**



**న్యాల్‌కల్, డిసెంబర్ 17, (జనం సాక్షి) :** న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ అరుదైన ఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పక్షం, పాతిక రోజుల్లో 5 /10 గురు గర్భిణీలు రావడం చాలా అరుదు. అలాంటిది ఏకంగా ఒకేరోజు వివిధ గ్రామాలకు చెందిన 5 గురు గర్భిణీలు ప్రసవాల కోసం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం అరుదైన ఘటన చోటు చేసుకుంది. సోమవారం రాత్రి వడ్డీ గ్రామానికి చెందిన మౌనిక, పూజ. హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన స్వరూప, కాకి జనవాడ గ్రామానికి చెందిన రేణుక, మంగళవారం తెల్లవారు జామున చాల్కి గ్రామానికి చెందిన తహసీమ్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయా గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలు గర్భిణీలను ప్రసవాల కోసం ఆసుపత్రికి తీసుకువచ్చారు. సోమవారం రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ సభిత, ఆయ కరణమ్మ, ఆయా గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తల ఆకారంతో.. స్టాఫ్ నర్స్ ఏ మాత్రం ఆందోళన చెందకుండా ఒకరి తర్వాత ఒకరిని ఏకంగా ఐదుగురి గర్భిణీలకు సుఖప్రసవం చేశారు. ముగ్గురు ఆడ, ఇద్దరు మగ శిశువులు జన్మించారు.



బాలింతలతో పాటు శిశువుల ఆరోగ్యం నిలకడగా ఉండడంతో స్టాఫ్ నర్స్ తో పాటు, ఆశ కార్యకర్తలు, గర్భిణీల కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఐదుగురు గర్భిణీలు సుఖప్రసవం చెందడంతో ఆయా కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, ఆరోగ్య సిబ్బంది మంగళవారం ఉదయం బాలింతలు, శిశువుల ఆరోగ్య వివరాలను పరిశీలించి అవసరమైన చికిత్సలు చేశారు. ప్రస్తుతం బాలింతలు, శిశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉందని వైద్యాధికారి స్పష్టం చేశారు.

## సీనియర్ సిటిజన్లతో సమాజానికి ఎన్నో సేవలు

### మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి





**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** సీనియర్ సిటిజన్లు సమాజానికి ఎన్నో సేవలు అందించారని, వారి అనుభవం, జ్ఞానం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. జాతీయ ఫెడరేషన్ డే సందర్భంగా మహబూబ్ నగర్ లో తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సీనియర్ సిటిజన్ల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఎలాంటి సమస్యలైనా నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమాజంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, ఆదరణ కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పెద్దల అనుభవం, జ్ఞానం సమాజానికి మార్గదర్శకంగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ కట్టుబడి ఉన్నాయని తెలిపారు. సమాజంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, ఆదరణ కల్పించడానికి యువత ముందుకు రావాలని, వారి అనుభవాలను పంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సీనియర్ సిటజన్ లకు శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, మహబూబ్ నగర్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సెక్రటరీ వరప్రసాద్, ప్రెసిడెంట్ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిలు గౌడ్, కార్యదర్శి బాలకిషన్, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజయ్య, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగపతిరావు, టి ఎన్ జి ఓ మాజి ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేధించారు




**వనపర్తి బ్యూరో (జనంసాక్షి) :** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం సమీపంలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పానగల్ మండలం దవాసి పల్లె గ్రామానికి చెందిన నందమ్మ అనే మహిళ ను నాగం దొడ్డి, జమ్మిచేడు గ్రామానికి చెందిన శివ, బోయ జమ్మన్న అనే ఇద్దరు వ్యక్తులు సదరు మహిళలు ఫోన్లో పరిచయం అయ్యారు.

గత నెల నవంబర్ 11న మహిళను పథకం ప్రకారం బ్రిడ్జి రంగాపూర్ దగ్గరికి రమ్మని నమ్మించి బీచుపల్లి కి వెళ్దామని తీసుకెళ్లారు. మహిళ దగ్గర ఉన్న 40 తులాల వెండి కడియాలు, రెండు మాసాల బంగారు చెవి కమ్మలు, ఒక మాసం మాటీలు, ఒక మాసం సైడ్ రింగు తీసుకొని వాట్సాప్ లో వాళ్ల అమ్మకు పంపాలి అని తీసుకొని పరారయ్యారు. మోసపోయానని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కు తరలించారు. సిబ్బంది పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి



**మల్దకల్, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** అరాచక,దుర్మార్గ,నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని జోగులాంబ గద్వాల జిల్లా వీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,మోనేష్,జయసింహ రెడ్డి,నూర్ పాషా, వెంకటేష్, శేఖర్ నాయుడు, ఆంజనేయులు, పరుశరాముడు, తిరుమల్, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు చేతులకు బేడీలు వేయించిన కాంగ్రెస్

**• అంబేద్కరా! సీఎం రేవత్‌కు జ్ఞానం ప్రసాదించు • బీఆర్ఎస్ నేతల వేడుకోలు**





**వనపర్తి, డిసెంబర్17, (జనంసాక్షి):** అసెంబ్లీ నియోజక వర్గంలోని లగచర్ల గ్రామ గిరిజన రైతుకు కాంగ్రెస్ సర్కార్ బేడీలు వేయించడం అమానవీయ చర్య అని పలువురు బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అల్లుడి ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చేది లేదన్న రైతులను హింసించకుండా సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానం ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మంగళవారం లగచర్ల సంఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్లు బి.లక్ష్మయ్య పలుస రమేశ్ గౌడ్,మాజీ మార్క్ ఫైడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కొడంగల్ లగచర్ల రైతులను అతికిరాతంగా అరెస్ట్ చేసి, జైల్లో నిర్భందించి, హింసలకు గురిచేసి, గుండె జబ్బు వచ్చిన కూడా, గిరిజన రైతును అతి కిరాతంగా ఒక ఉగ్రవాది వలే చేతులకు బేడీలు వేసి మానసికంగా వేధించారని అన్నారు. దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో రైతులు ఎవరి భూములను వాళ్ల కాపాడుకొనుటకు హక్కు కల్పించాలికానీ, హక్కు లను కాలరాస్తూ లగ చర్ల గ్రామ గిరిజన రైతుల భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత బంధువుల కోసం ఫార్మాసిటీ నిర్మించి కోట్ల రూపాయలు సంపాదించుకొనుటకు వేసిన దుర్మార్గపు ఎత్తుగడలని దుయ్యబట్టారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అతి కిరాతకంగా 35 రోజులపాటు జైల్లో ఉంచి నిర్బంధించి, చిత్ర హింసలకు గురి చేస్తున్నారని, ఇదెక్కడి ప్రజా పాలన అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, ఉపాధ్యక్షులు నీల స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు, బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, శాంతి రమేష్ నాయక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, మండల పార్టీ యువత అధ్యక్షులు చిట్యాల రాము, సీనియర్ నాయకులు సూగురు మురళి సాగర్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, గిరిజన నాయకులు, చంద్రశేఖర్ నాయక్, జాత్రు నాయక్, రవి నాయక్, బాబునాయక్, జయ రాములు నాయక్, బీసీ సెల్ నాయకులు సదుర్ల రమేష్ బాబు, పేట తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యుగంధర్ రెడ్డి, డాక్టర్ దానేలు, నందిమల్ల రమేష్, నిర్వాహక కార్యదర్శి నక్క మహేష్, మైనార్టీ నాయకులు ఏకే పాషా, మహమ్మద్ ఆరిఫ్ బాషా, ఎస్కే ఖయ్యూం, మహమ్మద్ సాదిక్, సయ్యద్ ముద్దసర్, ఖాదర్ప, రఘు బంగాలే, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్, మంద రాము, సూర్యవంశం రామస్వామి, ముని కుమార్, డేగ మహేశ్వర్ రెడ్డి, లోకాజీరావు, అఖిలేంధర్, బాలకృష్ణయ్య, సత్యం గౌడ్, తోట శ్రీను, విజ్జు, ఎన్. రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులను ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు



**టేక్మాల్, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన పారిశుద్ధ కార్మికులను మంగళవారం ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మికులు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలని, అనారోగ్యానికి గురైతే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్, చింత పెంటయ్య, సదానందం, మొగులయ్య, అశోక్, సాయిలు, దుర్గేష్, దుర్గమ్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**• మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్విరాజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** ఈనెల 23న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల రైతు వేదిక ప్రాంగణంలో రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. మంగళవారం రైతు వేదికలో రైతు దినోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఈనెల 23న సోమవారం మంజీరా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, డిఏ ఓ. శివ ప్రసాద్, పట్లోళ్ల సంగమేశ్వర్, వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులను ఎంపిక చేసి సన్మానించనున్నట్లు పృథ్వీరాజ్ తెలిపారు. జిల్లాలోని రైతులుపెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, శివయ్య, జ్ఞానోభా, కుమార్, రాంరెడ్డి, నందు, బీక్షపతి, నారాయణ్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో మద్దూరు జట్టుకు మొదటి బహుమతి



**మద్దూరు డిసెంబర్ 17 (జనంసాక్షి) :** సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలలో నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో మద్దూర్ మండల వాలీబాల్ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతి గెలుచుకున్నారు. బహుమతి సాధించిన క్రీడాకారులకు మద్దూర్ మండల వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అతిక్, సీనియర్ క్రీడాకారులు విటల్, మహేందర్, రాజు, రవి, రఘు, హన్మ్య నాయక్, సలాం, రమేష్, శాంతు, మహేష్, వెంకటేష్, సతీష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిరుపేదల కుటుంబానికి తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం




**ఉర్కొండ, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** మండలంలోని బాల్యలోక్య తండాకు చెందిన కేతావత్ లచ్య నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం 5000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం రవి, కే హనుమంతు, యం లక్ష్మణ్, కే. రవి, లక్ష్మణ్, కేతావత్ లక్ష్మణ్, కేతావత్ గోపాల్, మూడావత్ టాఖ్య, తిరుపతి, ఎన్. రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై వీధి కుక్క దాడి

**• మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలింపు**





**మక్తల్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :**మక్తల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గద్వాల పట్టణానికి చెందిన ఆరాధ్య ఆరు సంవత్సరాల బాలికను వీధి కుక్క కాటు వేయడంతో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాల పట్టణానికి చెందిన సారిక శేఖర్ గౌడ్ దంపతులు తన కూతురుతో కలిసి పట్టణంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న తన బంధువుల ఆనంద్ గౌడ్ ఇంటి దగ్గరికి వచ్చారు. తల్లిదండ్రులు బందులతో ఇంట్లో మాట్లాడుతుండగా చిన్నారి బాలిక ఇంటి ముందల ఉన్న వాకిట్లో ఆటాడుకుంటుండగా అటువైపు వచ్చిన వీధి కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేసి కరవడంతో ఆ పాప ఎడమ కాలుకు తీవ్ర రక్త గాయం కావడంతో కాలనీవాసులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విశేష ప్రతిభ



**చేర్యాల, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** జపాన్ కరాటే షో టో ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ టోర్నీలో ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని సెన్సాయి ఎమ్మెస్ పాషా తెలియజేశారు. ఆదివారం సిద్దిపేటలో దర్గా ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రాష్ట్రం యొక్క నలుమూలల నుండి దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఆకునూరు విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ టీ సీ మనోహర్, రాష్ట్ర ఫుట్ బాల్ కోచ్, వివిధ జిల్లాల కరాటే మాస్టర్లు పాల్గొని విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

## అక్రమ అరెస్టులు సరి కాదు



• **మ్యాకల్ భీమా**

**కృష్ణ, డిసెంబర్ 17, (జనంసాక్షి):** ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియాంబర్స్ మేంట్ వెంటనే విడుదల చేయాలని కృష్ణ మండలం కున్సీ గ్రామ ఓయు విద్యార్థి నేత మ్యాకల్ భీమ్ కోరారు. సరైన సమయంలో స్కాలర్ షిప్స్, రియం బర్స్ మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది గురి అవ్వుతుంటే ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదన్నారు, అలాగే రైతు భరోసా ఫించన్ పెంపు వంటి హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రశ్నించే గొంతూకులను ప్రభుత్వం అణిచి వేస్తుందని అక్రమ అరెస్తులకు భయపడే ప్రసక్తేలేదన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు



• **కాంగ్రెస్ యువజన నాయకులు సాదుల పవన్ కుమార్**

**నంగునూర్, డిసెంబర్ 17, (జనంసాక్షి) :**తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు జరుగుతోందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు నంగునూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ వేశారనీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైనవారిని ఎంపిక చేశారని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో 20 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేయాలని రేవంతన్న సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోందనీ, ఈ మేరకు ఏడాది 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరుగుకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందనీ, ఆ యాప్ ద్వారా అర్హులను గుర్తిస్తున్నామని వెల్లడించారు. పేదల్లోనూ అతి పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన డేటాను యాప్ ద్వారా సేకరించి, ఆ సమాచారంతోనే బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఉంటుందని అన్నారు. దరఖాస్తుదారులు మరణించి ఉంటే వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, తమకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందో లేదో అనే అపోహ పెట్టుకోవద్దని పవన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. చంద్రకళ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు శ్రీమతి తుపాకుల లావణ్య, దాసరి కిషన్, గ్రామ పంచాయతీ కారోబార్ అశోక్ దరఖాస్తుదారులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



• **మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్**

**సదాశివపేట, డిసెంబర్ 17, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్ గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని 23వ వార్డు దత్తాత్రేయ నగర్ కాలనీలో మంగళవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ పాల్గొని ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలించి లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మున్సిపల్ అధికారులు బస్వరాజ్, సాయిలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు అభినందనీయం

• **జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 17, (జనంసాక్షి):** విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయం జిల్లా ఎస్పీ చేన్నూరి రూపేష్ అన్నారు. మంగళవారం అంతర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారులు అందరు కలిసి సంఘంగా ఏర్పడటం సంతోషంగా ఉందని అన్నారు. రిటైర్డ్ అయినా కూడా మీరందరూ పోలీసు ఫ్యామిలేనని, మీ సంక్షే



మం కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని విశ్రాంత ఉద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తరుచూ యోగా వ్యాయామంతో పాటు కార్యాలయంలో ఇండోర్ గేమ్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా, లేదా ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్ నందు చికిత్స అవసరమైన ఎల్లవేళలా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా పోలీసు శాఖ మీకు మీ కుటుంబ సభ్యులకు ఏళ్ల వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, రిటైర్డ్ పోలీసు ఎంప్లాయ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య, రిటైర్డ్ డియస్పి కిష్టయ్య, విఠల్, మహేష్, ట్రెసరర్ శ్రీనివాస్ రావ్, అఫ్జల్, వినోద్, విజయ్ ప్రకాష్, ప్రభాకర్ రావు, పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి విజేతలు

**పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులు**



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కెట్క వసం చేసుకున్న పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులు. అండర్ 15 క్రికెట్ పోటీల్లో పెబ్బేర్ మోడల్ స్కూల్ క్రికెట్ టీం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందారు.. డిసెంబర్ 15,16 తేదీలలో వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టీ-10 అండర్ 15 క్రికెట్ టోర్నమెంట్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ స్థానం కోసం వరంగల్ జట్టుతో హెూరాహెూరిగా జరిగిన మ్యాచ్‌లో పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కెట్కవసం చేసుకున్నారు. క్రికెట్ జట్టు కెప్టెన్ చరణ్‌ను మరియు జట్టు సభ్యులయిన సాక్షిక్, మహేశ్, భీష్మంత్, చందు, పరుశురాముడు, అఫ్రోజ్, యోగేశ్వర్'ఫర్హాన్ రేహాన్, గణేశ్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి. నరేశ్ కుమార్ అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని అకాంక్షించారు. ఈ విజయానికి మూలస్తంభంగా నిలబడ్డ ఫిజికల్ డెట్కరెక్టర్ కమలాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం జట్టు సభ్యులకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్‌ను అందించారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో మోడల్ స్కూల్ పెబ్బేర్ క్రికెట్ టీం ఉత్తరప్రదేశ్ లక్నోలో జనవరిలో ఆడనుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిన్న గోపాల్, చిన్నయ్య, విజయలక్ష్మి, బుచ్చయ్య, మోసిన్, మంగమ్మ, నాగరాజు, రమేశ్. ఫకీరయ్య, గంగాధర్ రవి కుమార్, ఖదీర్, సుమిత్ర, హేమలత, హాఫీజ్, అంజనీదేవి, సాహిత్యలు పాల్గొన్నారు.

# తోమాలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**వనపర్తి బ్యూరో, డిసెంబర్17, (జనంసాక్షి):** పెబ్బేరు మండలం తోమాల పల్లి లో మంగళవారం ఎమ్మెల్యే మేఘరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమగ్రంగా ఉండాలని ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వాలని ఉద్దేశించి సర్వే ప్రారంభిచారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి గారి ఆదేశాలతోలి నియోజకవర్గం నేతృత్వంలో ప్రతి పేదవాడికి ఎస్పీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశం అని సురేందర్ గౌడ్ అన్నారు.

## లగచర్ల రైతులను విడిచిపెట్టేదాకా పోరాడుతాం



• **బీఆర్ఎస్వీ రాష్ట్రనేత శ్రావణ్ కుమార్**

**వనపర్తిబ్యూరో, డిసెంబర్ 17, (జనం సాక్షి):** ప్రజాస్వామి కంగా అరెస్టుచేసి జైళ్ళలో ఉంచిన కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని లగచర్ల రైతులను వదిలిపెట్టే దాకా పోరాడుతూనే ఉంటా మని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కుమార్ వెల్లడించారు. బీఆర్ ఎర్ కార్య నిర్వాహక అద్యక్షులు కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళ వారం గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలో ఆ పార్టీ నేతలు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. కేసులో నిర్దోశులను హింసిస్తు న్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసును మార్చాలని కోరుతూ అంబే ద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సంకెళ్ళు వేయించిన రేవంత్ రెడ్డికి అన్నదాతల ఉసురు ముడుతుందని ఎద్దేవా చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వం గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి వారిని ఇబ్బం దులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల నియంతలా వ్యవహరిస్తుందని, రైతులకు సంవత్సరం ఐనా రైతు బంధు వేయకుండా రైతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హర్యా నాయక్, బిళ్ళకంటి రాజు, వెంకటయ్య, కృష్ణారావు, శివ కుమార్, లచ్చ గౌడ్, మహ్మద్ గౌస్, గోపాల్, తోళ్ల రవి, ఓంకార్, లక్ష్మయ్య, తిరుపతయ్య, మల్లెల రాజు, కృష్ణయ్య, చిన్నయ్య, బుడ్డయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి



• **బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు : అశోక్ రెడ్డి.**

**చిలప్ చేడ్, డిసెంబర్17, జనంసాక్షి :** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా. చిలప్ చేడ్ మండలంలోని చిట్కూల్ గ్రామంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చిట్కూల్ గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి ఉపాధ్యక్షులు లక్ష్మణ్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దుర్గా రెడ్డి, రాజి రెడ్డి, యాదగిరి, శంకరయ్య, జగన్మోహన్ రెడ్డి, బాల్ రాజ్, బుజ్జి బాయ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములు మాయం

- ప్రశ్నిస్తే రైతులకు బేడీలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతులను జైలు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి దే
- లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి
- అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి పత్రం
- బిఆర్ఎస్ నాయకులు పట్నం మాణిక్యం, బుచ్చిరెడ్డి





**సంగారెడ్డి, ప్రతినిధి, 17(జనంసాక్షి):** ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం మాయం చేయాలని చూస్తోందని బిఆర్ఎస్ నాయకులు పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాలనుసారం.. లగచర్ల రైతులపై ప్రభుత్వ అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులకు బేడీల.. సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో ఒక వంకతో రైతుల భూములను మాయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. లగచర్ల గిరిజన రైతులు రెక్కల కష్టం చేసుకొని బతికిన భూములను ఫార్మా సిటీ పేరుతో భూములను తీసుకోవాలని చూస్తే ఆవేదనతో రైతులు అధికారులను అడ్డుకున్నందుకు జైలు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. నెల రోజులుగా లగచర్ల రైతులను విడుదల చేయాలని వివిధ రకాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం స్పందించకపోవడంతో దారుణం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి అయినా వస్తుందని కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగం సంకల పెట్టుకొని పార్లమెంట్ లో దేశం అంత తిరుగుతున్నారు... ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా.. రైతుకు స్వేచ్ఛ లేనివిధంగా చేస్తున్నారని విమర్శించారు. రైతులను ఏడిపిస్తున్నా ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని, రైతులు ఆగ్రహంతో ఉన్నారని తెలుసుకొని స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం లేదని అన్నారు. ప్రజా పాలన 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి హామీలు అమలు చేయడం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోతుందని హెచ్చరించారు. లగచల్ల బాధితులను బేశరథుగా విడుదల చేయాలని వారిపై కేసులు ఎతి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, చక్రపాణి, విఠల్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు విష్ణు అశ్విన్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, రుక్మోదీన్, మోహన్ సింగ్ నాయక్, ప్రకాష్, నాయక్, నాయకులు కృష్ణ, జీవి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సుధాకర్, మసూద్, శ్రీకాంత్, ఎర్రోళ్ల చిన్న, నవీన్, మసూద్ బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# న్యాల్ కల్‌లో.."జీవ వైవిధ్యంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు"..!





**న్యాల్ కల్, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డిడిఎస్ (డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహించారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, రేజింతల్, మామిడ్గి, మిర్జాపూర్ (బి), మెటల్ కుంట పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. పాత పంటలు, చుట్టూ ఉన్న ప్రకృతి, కనుమరుగైతున్న పండగలు, తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు కృష్ణవేణి, శృతి, గణేష్, శేషులకు ప్రథమ బహుమతి లభించగా.. మహమ్మద్ రిజ్వాన్, విష్ణు, చంద్రకళ, అంబికలకు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు. ప్రథమ, ద్వితీయ విజేతలుగా ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక బహుమతులతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డిడిఎస్ సంస్థ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**పాపన్నపేట, డిసెంబర్ 17, (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాపన్నపేటలో కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా రామారపు రవీందర్ గుప్త, కోశాధికారిగా మదిరే వీరేశం గుప్త ఎన్నికయ్యారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా బెజుగం రజినీ, ప్రధాన కార్యదర్శిగా పత్తి మంజుల, కోశాధికారిగా చీనూరి వీణలు ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా రాజేశ్వర్ గుప్త మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మహా పాదయాత్ర

- నేడు తూప్రాన్లో స్వాగతం పలకనున్న రొండా మల్లారెడ్డి బృందం
- బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న గో మహా పాదయాత్ర



**శివ్వంపేట డిసెంబర్ 17 (జనంసాక్షి) :** గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోవు హత్యలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన గో మహా పాదయాత్ర ఈనెల 16 న రాత్రికి రామయంపేట చేరుకున్నదని ఏబీఏపీ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రొండా మల్లారెడ్డి, గో మహా పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వాములు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేశి ఆవు అయిన గో మాత తో కలిసి ఇప్పటికి వరకు కాశ్మీర్ నుంచి ఇక్కడ వరకు 180 రోజులల్లో 2900 కిలోమీటర్ల పాదయాత్ర నడవడం జరిగిందన్నారు. ఈ నెల 17 ఉదయం గో పాదయాత్ర రామయంపేట నుంచి ప్రారంభమై రాత్రికి తూప్రాన్ కు చేరుకుంటుందని చెప్పారు. బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ గో మహా పాదయాత్ర బృందానికి ఏబీఏపీ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రొండా మల్లారెడ్డి అయ్యప్ప గురు స్వామి ఆధ్వర్యంలో ఈ నెల 18 న గో మహా పాదయాత్ర బృందానికి మాసాయి పేట ఘన స్వాగతం పలకనున్నట్లు రొండా మల్లారెడ్డి తెలిపారు. ఆవును జాతీయ ప్రాణిగా గుర్తించేవరకు తన పోరాటం ఆగదని కొనసాగుతూనే ఉంటుందని బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రతి గో భక్తుడు ఈ పాదయాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. చాలామంది తన పాదయాత్రలో పాల్గొంటూ, తన వెంట వారి నడకని కొనసాగిస్తున్నారు. ఈ గో మహా పాదయాత్ర గ్రామ శివారులోకి చేరుకోగానే సామాన్య ప్రజలు కూడా ఆప్యాయంగా పలకరిస్తూ, మా బృందానికి ఘన స్వాగతం పలుకుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

# క్రీడాకారులకు ఏకరూప దుస్తులను అందచేసిన నవీన్ గుప్తా



**శివ్వంపేట డిసెంబర్ 17, (జనంసాక్షి):** సీఎం కప్ లో భాగంగా మండల స్థాయి ఖో-ఖో పోటీలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీకి వెళ్లిన శివంపేట మండల ఖో- ఖో జట్టు 15 మంది సభ్యులకు ఏకరూప దుస్తులు (జెర్సీ డ్రెస్)లను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రం లో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడలకు తనవంతు సహాయంగా క్రీడాకారులకు ఏకరూప దుస్తులు అందించడం జరిగిందన్నారు. క్రీడాకారులకు భవిష్యత్తులో ఎలాంటి సహకారం అయిన అందించడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే నవీన్ గుప్తా సేవల పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ, నవీన్ గుప్త అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఉరేసుకుని వ్యక్తి మృతి



**కృష్ణ, డిసెంబర్ 17 (జనంసాక్షి):** కృష్ణ మండలం చేగుంట గ్రామానికి చెందిన గడ్డమిద బసవరాజు(49) అనే వ్యక్తి తన పొలంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బస్వరాజు తాగుడుకు బానిసై ఇంట్లో తరుచూ గొడవ పడుతుండెవాడు. బసవరాజు ఇంతకుముందు ఇంట్లో తాగి గొడవ పడుతుండేవాడు, అప్పుడప్పుడు ఇంట్లో చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయి మరల తిరిగి వచ్చేవాడు. అదే క్రమంలో సోమవారం తాగి మనస్థాపానికి గురై ఆరోగ్యం బాలేనందున తన పొలంలో గల వేప చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయాడని తెలుస్తుంది. కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు.

# తెలంగాణ క్రికెట్ టీం కెప్టెన్‌గా జాహ్నవి



**మక్తల్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** అండర్ 16 విభాగంలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థి జాహ్నవి తెలంగాణ క్రికెట్ టీం కెప్టెన్‌గా ఎంపికైంది. ఈ సందర్భంగా సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడా రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ జగదీశ్వర్, ప్రిన్సిపాల్ మై బలి, పాఠశాల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం



• బిబిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాజుల ఆశిరెడ్డి ...

**మాగనూర్ డిసెంబర్ 17, (జనంసాక్షి):** రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తున్నదనీ బిఆర్ఎస్ మక్తల్ నియోజకవర్గ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రైతు సమస్యలపైమాగనూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయతకు నిదర్శనమని అన్నారు. అణిచివేత విధానాలకునిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే అదే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, అశోక్ గౌడ్, సుదర్శన్ గౌడ్, నర్సింహులు, పులరాము, శంకర్ సగరం లక్ష్మణ్, పల్లె మారెప్ప, ఈశ్వర్ యాదవ్, ఆవిడప్ప, శంకరప్ప, మరెప్ప, శ్రీను, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్, తిప్పిరెడ్డి, నాయుడు, జమిల్, సూతరిరవి, నర్సింహా, సుల్తాన్, రఘు, అశోక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## BC కమిటీ ఎన్నిక



**బిజినేపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి):** మండల పరిధిలోని బోయపూర్ గ్రామంలో, బిజినపల్లి మండల జ్యోతిరావు పూలే చైతన్య కమిటీ ఆధ్వర్యంలో బోయపూర్ గ్రామ బీసీ కమిటీని మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులు దాసర్ల సైదులు. గ్రామ ఉపాధ్యక్షులు దాసర్ల భాస్కర్, గ్రామ ఉపాధ్యక్షులుదాసర్ల ఆనందం, ప్రధాన కార్యదర్శి దాసర్ల వెంకటస్వామి, కోశాధికారి ముద్దంగుల మల్లేష్, సహాయ కార్యదర్శులు ముద్దంగుల నారాయణ, గౌరవ సలహాదారులు దాసర్ల పురుషోత్తం, ముద్దంగుల తిరుపతయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అభివృద్ధి పనులను 'కాంగ్రెస్' పరిశీలన



**వనపర్తి బ్యూరో,డిసెంబర్ 17 (జనంసాక్షి):** పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖపూర్ గ్రామంలో చేపట్టిన సైడ్ డ్రైన్ మురుగు కాల్వల నిర్మాణం అంగన్వాడీ భవన తాత్కాలిక మరమత్తు లాంటి పలు అభివృధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల మేరకు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ పంచాయతీ రాజ్AE కార్తీక్ స్థానిక నాయకులకు ఆదేశించారు. పనులు పరిలించిన వారిలో జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, గ్రామ సీనియర్ నాయకులు రామకృష్ణ యాదవ్, న్యాయవాది కావలి గోవింద్ నాయుడు, శివసాయి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్లలో అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలి

• అంబేద్కర్ విగ్రహానికి వినతి.

**బిజినేపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను. అణచివేతల నుంచి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలని మంగళవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని కాలరాస్తూ దళిత గిరిజనుల పై అక్రమ కేసులు బనాయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కొడంగల్‌లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం



కుట్ర చేస్తున్నది అట్టి భూములను ఓ ఫార్మా కంపెనీకి అప్పజెప్పడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆ కుట్రను తిప్పుకొట్టేందుకు పేద రైతులు అడ్డుపడడంతో వారిపైన అక్రమ కేసులు బనాయించి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయో గించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ. ఆమన వియ అణచివేత విధానాలకు ప్రభుత్వం భేషరతుగా దిగివచ్చి రైతులపై పెట్టిన అక్రమ కేసులను తొల గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, వంశీ నాయక్, ఉషన్న, తిరుప తయ్య, తిరుపతిరెడి, ఖదీర్, లక్ష్మయ్య, విగరంబద శీను, శేఖర్ రెడ్డి, శేఖర్ రావు, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు



**మఖ్తల్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ 1972 నుండి పెన్షనర్స్ సమస్యల కొరకు పోరాటం చేసి, సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా పది సంవత్సరాల తర్వాత ఆనాటి ప్రధాన న్యాయమూర్తి వైవి.చంద్ర చూడు పెన్షనర్స్ కు అనుకూలంగా తీర్పును 1982 డిసెంబర్ 17న ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న పెన్షనర్స్ డేను దేశమంతట జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మక్తల్ నియోజక వర్గంలోని 100 మంది పెన్షనర్స్ (రిటైర్డ్ ఎంప్లాయిస్)ను పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి .భాస్కర్ శాలువా, మెమొంటతో ఘనంగా సన్మానించి అభినందించారు. పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో 20 మంది పేషెంట్స్ కు బ్రెడ్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, నిర్వహణ కార్యదర్శి సూర్యప్రకాష్, జి. నాగప్ప, బి. సంజన, అరుణ, సుజాత, ప్రేమలత, విద్యావతి, నర్సమ్మ, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, గవర్నమెంట్ డాక్టర్ ప్రత్యూష, విరూత, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

• ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి భరత్ కుమార్

**చేర్యాల,డిసెంబర్ 17, (జనంసాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాలలోఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్ సందర్శించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు బ్లాంకెట్స్, గరం కోట్లు చలికాలంలో వేడి నీళ్లు అందించాలని, రోజుకి కొన్ని జిల్లాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని దానిపై హాస్టల్ లోకి విద్యార్థి నాయకులను అనుమతి ఇవ్వడకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలపై మాట్లాడేవారు ఎవరు అని ప్రశ్నించా




రు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నరేష్, సంజు, అఖిల్, భరత్, దినేష్ రాజు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి చల్లగా చూడాలి



**తూప్రాన్, డిసెంబర్ 17, (జనంసాక్షి):** రేణుక ఎల్లమ్మ తల్లి అందరిని సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సమస్య ప్రజలను చల్లగా చూడాలని ఏడుకొండలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు తూప్రాన్ పెట్రోల్ పంపు వద్ద గల ఎల్లమ్మ దేవాలయం వద్ద ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు దేవీ ఉపాసకులు రవీంద్ర శర్మ రామకృష్ణ శ్రమలు రేణుక ఎల్లమ్మ జమదగ్నిల్ల కళ్యాణం నిర్వహించారు అనంతరం మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి మల్లారెడ్డి మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు ధర్మేందర్ మైనార్టీ నాయకులు జావేద్ బబ్లు రఘుపతి ధనరాజ్ బాలేష్



ముదిరాజ్ జండపల్లి సత్యనారాయణ నరసింహారెడ్డి వెంకటేష్ జానకి రామ్ గౌడ్ మల్లేష్ రాజు సహదేవ్ గౌడ్ నందన్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ సాయి గౌడ్ ప్రవీణ్ గౌడ్ బాలేష్ తదితరులు పాల్గొన్నారు

# చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

• సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట బ్యూరో, డిసెంబర్ 17, (జనంసాక్షి): మంగళవారం నాడు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయం లో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ విలేఖరులతో సమావేశం లో మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జరిగే బోయే చలో రాజ్ భవన్ ను విజవంతం చేయాలని సిద్దిపేట నియోజకవర్గ ప్రజల ను కోరారు. ఈ సందర్భంగా పూజల హరి కృష్ణ మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం నాడు ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ



మహేష్ కుమార్ గౌడ్ చలో రాజ్ భవన్ కార్యక్రమం ఉంటుందని నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణ తో రాజ్ భవన్ వరకు చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి, ఇంచార్జి విశ్వనాథ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాలు వారు పాల్గొంటారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ఇజజ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్ కౌన్సిలర్ ఎల్లం యాదవ్ అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, రూరల్ మండలం రాములు, మల్లేశం మహిళా నాయకులు రజని, సన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల భూములు లాక్కోవడమే కాంగ్రెస్ ఎజెండా

• లగచర్ల రైతులను కాపాడాలంటూ అంబేద్కర్‌కు వినతి

హత్నూర,డిసెంబర్ 17, (జనంసాక్షి): ప్రజా పాలన ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం పాశవిక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. లగచర్ల రైతులపై రేవంత్ సర్కార్ చేస్తున్న దౌర్జన్యకాండను వ్యతిరేకిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌ రస్తా వద్ద నిరసన వ్యక్తం



చేశారు.కాంగ్రెస్ నిరంకుశ పాలన నుండి లగచర్ల రైతులను కాపాడాలని కోరుతూ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కుని రైతులకు సంకెళ్లు వేసి జైల్లో నిర్బంధించడం అన్యాయమన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే వారిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ, ఇంద్రసేనారెడ్డి, ఇబ్రాహీం, పందుగ రవి,వీరెందర్,యాదగిరి తదితరులు ఉన్నారు.

# రైతులకు బేడీలు వేయడం తగదు

• అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

శివ్వంపేట డిసెంబర్ 17 (జనంసాక్షి): కాంగ్రెస్ పాలనలో రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ప్రశ్నించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో శివ్వంపేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని ఆయన మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల జీవనాధారమైన భూములను లాక్కోవడానికి పది నెలలుగా ఈ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెడుతుందన్నారు. లగచర్ల రైతులను అన్యాయంగా జైలులో పెట్టి, బేడీలు వేసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. అక్రమ కేసులతో జైలులో



ఉన్న రైతులందరిపై పెట్టిన కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బాబూరావు, మాజీ ఎంపీటీసీ ఇందిర శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, లక్ష్మీనర్సయ్య, వెంకటేశ్, రాంచందర్ గౌడ్, కల్లూరి వెంకటేశ్, రామాగౌడ్, కొండల్ ఉన్నారు.

## నాణ్యత పాటించాల్సిన బాధ్యత నిర్వాహకులదే



• కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 17, (జనంసాక్షి) : ఫుడ్ కోర్ట్ లో నాణ్యత పాటించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ ఫుడ్ కోర్ట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్ట్ లో నాణ్యతతో పాటు పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కనకదుర్గ ఫుడ్ కోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్స్ పెరుమాళ్ళ పవన్, రాకేష్ ఠాగూర్ , ముదిరాజ్ సంఘం నాయకులు కోత్లాపూర్ శ్రీనివాస్, రమేష్ ఠాకూర్, ఆరూర్ అంజన్న, రాములు, పి ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా రిటైర్డ్ పెన్షనర్ల దినోత్సవం

• పలువురు సీనియర్ పెన్షనర్లకు సన్మానం

జోగిపేట, డిసెంబర్17, (జనంసాక్షి): రిటైర్డ్ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు బి. ప్రేమ్ కుమార్, ఎం మనోహర్ ప్రసాద్ ఆధ్వర్యంలో 14 మంది విశ్రాంతి ఉద్యోగులకు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. పలువురు సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులైన సిహెచ్. చంద్రమౌళి, వై దుర్గారాం, కే. కృష్ణారావు, సి. నర్సింహారెడ్డి, పి. పండరయ్య, పి. రాంరెడ్డి, కే. వీరేశం, వి. రామచంద్రారెడ్డి, పి. ఎల్లప్ప, బి. విశ్వనాథం, ఎం. వెంకటేశం, ఎస్. రాఘవులు, నరసింహులు, ఎం. వీరయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అందోల్ తహసిల్దార్ విష్ణు సాగర్, ఎస్ టివో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో కార్యవర్గ సభ్యులు శంకరప్ప, రాంరెడ్డి పలువురు పాల్గొన్నారు.



## చెరువు కట్ట హనుమాన్ ఆలయం వద్ద బోర్ ప్రారంభం



తూప్రాన్, డిసెంబర్ 17, (జనంసాక్షి): తూప్రాన్ మున్సిపాలిటీ చివర్లో పెద్ద చెరువు కట్టపై గల భక్త వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆత్రేయ గురుస్వామి సమక్షంలో నాయకులు బండ నాగరాజు యాదవ్ సహకారంతో భక్తులకు దేవాలయం వద్ద పూజలు నిర్వహించి బోర్ వేశారు బండ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ హనుమంతుని కృపతో వాటర్ ఫుల్ రావడం ,సంతోషకరంగా ఉందని ఇక్కడ హనుమంతుడు భక్తులకు కోరిన కోరికలను ఇస్తూ ఇలవేల్పుగా కొలవబడుతున్నాడని నమ్మకంతో ఇక్కడ దైవదర్శనం చేసినచ అన్ని విధాల శుభాలు జరుగునని మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, రేపల్లె యాదగిరి, గడ్డం ప్రశాంత్ కుమార్, రేపల్లె నాగరాజు, రాథోడ్ యాదగిరి, రమేష్, శ్రీకాంత్ ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## శివ్వంపేటలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



శివ్వంపేట డిసెంబర్ 17 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులను గుర్తించడానికి కింది స్థాయి అధికారులు నడుం బిగించారు. అందులో భాగంగానే గత కొన్ని రోజులుగా శివంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక సర్వే శరవేగంగా కొనసాగుతుంది. మంగళవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సమయంలో ఆమె వెంట పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు అరుణ్, ఈసారపు రాజు, వెంకటేష్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## లగరచర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

• అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 17, (జనంసాక్షి): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు మంగళవారం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వరిగుంతం, చిన్నగంపూర్, ఏటిగడ్డ మాందాపూర్, పోతంశెట్టిపల్లి, రంగంపేట గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్ర ంమంలో సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, ఎం డి సాజిద్ ఖాన్.



## పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్ట్



**జిన్నారం, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** జిన్నారం మండల కేంద్రం లోని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను జిన్నారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు! చలో ఇంద్ర పార్క్ ముట్టడి కి మద్దతుగా ధర్నాకు వెళ్తుండగా తమను అరెస్టు చేయడం సరికాదు అంటూ కార్మికుడు నరసింహ అన్నారు.పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కారోబార్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.


## లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- **చేర్యాలలో అంబెద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి**



**చేర్యాల, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం చేర్యాలలో అంబెద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టిన వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైల్లో నిర్బంధించిన రైతులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్, పుల్లంపల్లి కరుణాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, మండల పట్టణ కార్యదర్శులు కోతి దాసు, బురగోని తిరుపతి గౌడ్, నాయకులు పంతులు నరసయ్య, శివగారి అంజయ్య, మంచాల కొండయ్య, తాడెం రంజిత కృష్ణమూర్తి ,తాండ్ర నవీన్ రెడ్డి, వెలికట్టే శివశంకర్ గౌడ్, కొంగరి గిరిధర్, యాట బిక్షపతి, పచ్చిమడ్ల మానస, అరిగే కనకయ్య, కర్రోళ్ల ఎలిషా, బంగారుగళ్ళ కిరణ్, బుడిగె శీను గౌడ్, కూరపాటి మధుసుధన్, భూమిగారి రాజేందర్, పచ్చిమడ్ల బాచి గౌడ్, ఆవుశర్ల కిషోర్,పాల్గొన్నారు.

## గోరక్ష భూ రక్ష దేశ రక్షణ కాశ్మీర్ నుండి బయలుదేరిన బాలకృష్ణ పాదయాత్ర



**తూప్రాన్ ,డిసెంబర్ 17, (జనంసాక్షి):** గోరక్ష భూ రక్షణ. మన దేశ హిందూ ప్రజలందరికీ రక్షణ కోసం అయ్యప్ప గురు స్వామి బాలకృష్ణ స్వామి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోరక్ష మహా పాదయాత్ర మంగళవారం రాత్రి తూప్రాన్ కు చేరుకుంది స్వామికి తూప్రాన్ అయ్యప్ప దేవాలయ నిర్వాహకులు సిమ్మింగ్ శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి బజారు రూపేష్ గురుస్వామి మరియు అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో బాలకృష్ణ గురుస్వామికి గోవుకు మంగళహారతులతో స్వాగతం పలికి ఊరేగింపుగా అయ్యప్ప దేవాలయం వరకు తీసుకెళ్లారు సెప్టెంబర్ 27వ తేదీన కాశ్మీర్ నుండి ఈ పాదయాత్ర ప్రారంభించినట్లు బాలకృష్ణ గురుస్వామి తెలిపారు 77. రోజులు 9. రాష్ట్రాలు.2500 . కిలో మీటర్లు పైగా పాదయాత్ర చేశానని చెప్పారు సెప్టెంబర్ 27న కాశ్మీర్ నుండి బయలుదేరానని వచ్చే సంవత్సరం మార్చి 27 రోజున కన్యాకుమారి వరకు యాత్ర కొనసాగుతుందని స్వామి బాలకృష్ణ తెలిపారు. ఈరోజు సాయంత్రం 5.గంటలకి శివాలయం నుండి మంగళ వాయిద్యాలతో భజన పాటలతో అయ్యప్ప దేవాలయం వరకు సాగనంపారు ఒక ఆవు లో ముక్కోటి దేవతలకు ప్రతిరూపంగా ఆరాధిస్తాము పూజిస్తాము అలాంటి గో సంరక్షణ కోసం ఒక స్వామి చేపట్టిన మద్దతు ఇవ్వాలని కోరారు.

# శిలాఫలకాలు ఏర్పాటు చేయడం సరికాదు

- **హడావిడిగా శిలాఫలకాలు ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోం**
- **పనులు పూర్తి చేయండి సహకరిస్తాం**
- **మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



**జిన్నారం, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** అభివృద్ధి పనులు పూర్తికాకముందే హడావిడిగా శిలాఫలకాల ఏర్పాటు చేయడం సమంజసం కాదని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. బొల్లారం మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగానే ఉన్న, హడావిడిగా పాలకవర్గం శిలాఫలకాల ఏర్పాటు చేయడానికి వ్యతిరేకించారు. మున్సిపాలిటీలోని బి.సి కాలనీ, ఐ.డి.ఏ బస్తి, లక్ష్మీ నగర్, జ్యోతి నగర్ తదితర కాలనీలలో పనులు అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు. ఉన్నటుండి వెంటనే శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని ఆలోచన సరైన విధానం కాదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా అభివృద్ధి పనులను పూర్తి చేశాకే శిలాఫల కాలు ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామన్నారు. అందుకు తమ సంపూర్ణ మద్దతు కూడా ఉంటుందన్నారు. అలా కాకుండా అస్తవ్యస్తంగా పనులను పూర్తి చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని చూస్తే ఆందోళన కార్యక్రమాలకు సైతం దిగుతామని హెచ్చరించారు. ప్రజలు కూడా హర్షించరన్నారు. ప్రజా క్షేత్రంలో చేసే మంచి పనులు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయనే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం'లో కౌన్సిలర్లు సుజాత,గోపాలమ్మ, కోప్షన్ మెంబర్ మునీర్, లక్ష్మా రెడ్డి(ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు), స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య ,రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చంద్రారెడ్డి, చక్రపాణి, పాండు, రమేష్ రెడ్డి, యువజన నాయకులు బషీర్, లక్కన్, ఇమ్రాన్, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ భాగస్వామ్యం కీలకం

- **మండల విద్యాశాఖ అధికారి రచ్చ కృష్ణయ్య**
- **కడవేర్గు ప్రాథమిక పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిణీ**



**చేర్యాల డిసెంబర్ 17, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి సమాజ భాగస్వామ్యం కీలకమని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కృష్ణయ్య మంగళవారం చేర్యాల మండలం కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో గ్రామ వాస్తవ్యులు జల్లి రమేష్ తనయుడు సంయుక్త్ పుట్టినరోజు పురస్కరించుకొని 1లక్షా 20వేల రూపాయల విలువగల క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు కాసం ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి రచ్చ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి సమాజ భాగస్వామ్యం అత్యంత కీలకమని, నేడు సమాజానికి ప్రభుత్వ పాఠశాలల మధ్య అంతరం పెరుగుతున్న తరుణంలో దాతలు మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అదనపు స్పెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని, అందుకు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మద్దూరు పుష్ప కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు జల్లి రమేష్ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శబరిమలకు వెళ్లిన అయ్యప్ప స్వాములు



**రేగోడ్, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** 41రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు మంగళవారం నాడు శబరిమల యాత్రకు తరలి వెళ్లారు. మండల కాల దీక్ష ముగిసిన సందర్భంగా రేగోడ్ అయ్యప్పలు స్థానిక శివరామ మహరాజ్ మఠంలో గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం గణపతి హెూమం చేసి పడి పూజ నిర్వహించిన స్వాములు ఇరుముడులు ధరించి హనుమాన్ దేవాలయ దర్శనం చేసుకుని వాహనంలో శబరి యాత్రకు తరలి వెళ్లారు. భక్తులు పాల్గొని స్వాములను సాగనంపారు.కార్యక్రమంలో గురు స్వామి రాములు, స్వాములు అరవింద్, శ్రీశైలం, శ్యామ్, నగేష్, చారి, రాములు, కృష్ణ, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు



**జోగిపేట్, డిసెంబర్17, (జనంసాక్షి) :** అయ్యప్ప స్వాములు ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు అంగరంగ వైభవంగా చేపట్టారు. క్లాక్ టవర్ నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ముందుకు కదిలారు. కౌన్సిలర్ నాగరాజు క్లాక్ టవర్ వద్ద ఆభరణాలతో ముందుకు కదిలారు. అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుమారుగా 500 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జోగిపేట తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అయ్యప్ప స్వాముల బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 26 నుండి హస్నాబాద్ లో ఉర్సు ఉత్సవాలు



• హాజరు కానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**రాయికోడ్, డిసెంబర్ 17, (జనంసాక్షి):** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలోని ఈనెల 26 నుండి 30 వరకు శ్రీ శ్రీ హజరత్ సెంసర్ ఉర్సు జాతర ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ మేరకు జాతరకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, మాజీ ఎంపీపీ అధ్యక్షులు మమత అశోక్, మాజీ ఎంపీటీసి జి. విట్టల్, నాయకులు ఆనంద్, మొదేళ్ళ విట్టల్, మొగులయ్య తదితరులు మంత్రి దామోదర్ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్యకు అందజేశారు. 26న గురువారం రాత్రి 7 గంటలకు సర్కారీ గంధం కలదన్నారు. 27న శుక్రవారం ఉర గంధాలు హసనాబాద్ ఔరంగ నగర్ ఎంకేపల్లి కోడూరు గ్రామంలో చిన్న పెద్దల గంధం కలదన్నారు. 28న శనివారం కవాలి, 29న ఆదివారం దీపాల పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు భారీ జాతర ఉంటుందన్నారు. ఈ నెల 30న సోమవారం మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ న్యాయవాది జి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి, తదితరులు హాజరవుతారన్నారు. ఈ కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు మూడు తులాల వెండి కడియం ప్రథమ బహుమతిగా, ఐదు తులాల వెండి కడియం ద్వితీయ బహుమతిగా ఇవ్వబడునన్నారు. హస్నాబాద్ గ్రామ ప్రజలకు మరియు చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిసర ప్రాంతాల కంటే దూరమున్న వారికి మాత్రమే కుస్తీ పోటీలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. వివిధ గ్రామాల్లోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విఠల్ నాయకులు నాగభూషణం ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ధ్యేయం



• యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని బాబు

**చేర్యాల, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ధ్యేయమని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి, గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతి కార్యదర్శి కొయ్యడ సందీప్ కుమార్‌తో ఇంటింటా తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు ఇవ్వకుండా నయా మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే ఇండ్లు నిర్మించుకునే అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే ద్వారా అనర్హులను ఏరివేసి అర్హులైన పేద ప్రజలను గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత బాలరాజు, రణం శ్రీకాంత్, జంబల వెంకటరెడ్డి, ఇందిరామ కమిటీ సభ్యులు కరెడ్ల మాధవరెడ్డి, తోళ్ల రాజేశ్వరి, మహమ్మద్ అహమ్మద్, కోయినేని నరసయ్య, పోరండ్ల వెంకటేష్, శిగుళ్ల బాలరాజు, సుంకరి వీరయ్య, గోనెపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొల్చారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పర్యటన



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 17, (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం మండలంలో బుధవారం మధ్యాహ్నం 1-30 గంటలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పర్యటించనున్నట్లు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారు మల్లేశం గౌడ్ తెలిపారు. ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినీ రెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. రంగంపేట గ్రామంలో కృష్ణ సేటు రైస్ మిల్లు జరుగు సత్యనారాయణ వ్రతంకుహాజరు కానున్నారు. అలాగే మండలంలో ఏడుగురి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎనగండ్ల, కోనాపూర్ తుక్కాపూర్ గ్రామాలలో ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుస్తారని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, మండల కార్యవర్గ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సందెపు రాళ్ల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



**మఖ్తల్, డిసెంబర్ 17, (జనంసాక్షి):** పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన సందెపురాళ్ల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. కీర్తిశేషులు ఆడెం లక్ష్మన్న కుమారుడు ఆడేం గోపి (సాయి గణేష్ మొబైల్స్) దాతలుగా మొదటి బహుమతి 8తులాల వెండిని గుడెబల్లూర్ సూరి(116 కేజీలు), రెండవ బహుమతి కింద 5తులాల వెండి ని కున్ని నర్సింహ (111కేజీలు), మూడో బహుమతి కింద 2 తులాల వెండిని పంచదేవ్ పాడ్ నగేశ్ (105 కేజీలు)లకు అందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్యాంసుందర్ ఆచారి, ఆలయ ప్రధాన ధర్మకర్త ప్రాణేశా చారి, అరవింద చారి, సిబ్బంది శ్రీనివాస్, నేతలు అశోక్ గౌడ్, వాకిటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి: బిఆర్ఎస్



**నర్సాపూర్, డిసెంబర్17, (జనంసాక్షి) :** లగచర్ల రైతుల పై అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొగ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు,మంగళవారం నర్సాపూర్ చిల్డ్రన్ స్పార్క్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతుల పై అక్రమ కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నలను చిత్రహింసలు చేశారన్నారు, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాబ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, శివకుమార్, గౌరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పంబల్ల రాంచెందర్, నాయకులు తంగెడుపల్లి ఆంజనేయులు, నాగరాజ్ గౌడ్, గజ్జెల జగపతి, విఠల్ గుప్త, మురళీ గౌడ్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్, డిసెంబర్17, (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగవారం కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నర్సాపూర్ మండలం నాగుల పల్లి గ్రామానికి చెందిన మీనాకు 25,000 కాగాజ్ మద్దూరు గ్రామానికి చెందిన రేఖకు 19,000వేల రూపాయల చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ గౌడ్,రషీద్, ఉదయ్ కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా బట్టల పంపిణీ



• సేవదల్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్

**కొండాపూర్, డిసెంబర్17, (జనంసాక్షి):** మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు. యువ నాయకులు గౌండ్ల ప్రశాంత్ గౌడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు చీరలు, బట్టల పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అన్నిపండుగలకు తన వంతు ఏదో విధంగా సహాయం చేస్తూ గ్రామ ప్రజలను సంతోషపరుస్తూ పండుగలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మోష, షరీఫ్, ఆగమయ్య, దేవయ్య, జీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనపై బిఆర్ఎస్ నిరసనలి



• అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**మక్తల్, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్లు పి నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల లోని పేద గిరిజన, దళిత రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో అన్యాయంగా నిర్బంధించి, రైతున్నలపై అక్రమంగా రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రభుత్వం అణిచివేత విధానాలను మానుకోవాలని రైతున్నపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎరుకలి మొగులప్ప, జగ్గాలి రాములు, సోంభూపాల్ గౌడ్, నిరంజన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, యం.డి .మన్నాన్, నర్సింహులు, దండు నాగిరెడ్డి, జుట్ల.సాగర్, బండారి ఆనంద్ చిట్యాల ఉమాశంకర్ గౌడ్, పాల్గొన్నారు.

## శాంతి గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**చారకొండ, డిసెంబర్ 17, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తించేందుకు మొబైల్ యాప్ సర్వేలో పూర్తి వివరాలను శాంతి గూడెంలో పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రజా పాలన లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అర్హత ఉన్నవారికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు అన్నారు . శాంతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల హాస్టల్‌ని తనిఖీ చేసిన సీఈఓ భాగ్యలక్ష్మి

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలోని కస్తూర్బా పాఠశాల హాస్టల్ ను మంగళ వారం జిల్లా పరిషత్ సీఈవో భాగ్యలక్ష్మి కేజీబీవీను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనంలో మెనూ ను పాటించలని తెలిపారు. కేజీబివి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థు లకు వడించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి..ఈ. ఓ.జ్యోతి, హాస్టల్ ప్రత్యేక ఆధికారి పాల్గొన్నారు.



# అడవి సత్కారం చెరువు ధ్వంసం

- ముదిరాజుల అస్తిత్వం పై దాడి చేసిన రెడ్డిలు అన్ని చెరువులో జలకల ఈ చెరువు మాత్రం వెలవెల
- అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్





**మక్తల్, డిసెంబర్ 17, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం అడవి సత్కారం గ్రామంలో ఉన్న చెరువు కొంతమంది రెడ్డిలు ఆ చెరువు లోపల ఉన్న భూమిని ఆక్రమించాలనే వక్ర బుద్ధితో కొంతమందిని పావులుగా వాడుకొని ముదిరాజుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు, ఆ చెరువుకు ఉన్నటువంటి తూమును పూర్తిగా ధ్వంసం చేసి జెసిబి సాయంతో చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేశారు, అదేవిధంగా చెరువులో నిలిచే నీటిని పూర్తిగా బయటకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున గోతి తీసి మొత్తం నీరును వాగు కు వెళ్లే విధంగా గోతితవ్వారు, ఇంత జరిగినా కూడా ఆ గ్రామంలో ఉండే కొంతమంది రాజకీయ నాయకులు వారికి వత్తాసు పలుకుతూ ముదిరాజులను అనుగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆ గ్రామంలో ఉన్న కొంతమంది మీడియాకు సమాచారం ఇచ్చారు, ఇట్టి విషయమై ముదిరాజ్ సంఘం నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ గత కొన్ని నెలల క్రితమే మాగనూరు తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం తాసిల్దార్ స్థానిక ఆరైను రెవెన్యూ అధికారులను అడవి సత్యారం చెరువు పై పూర్తి విచారణ జరిపి తనకు రిపోర్ట్ ఇవ్వాలని మండల రెవెన్యూ అధికారిని గ్రామానికి పంపారు. వారు పూర్తిగా గ్రామానికి వెళ్లి చెరువు పై ఉన్న పూర్తి వివరాలను అక్కడ అక్రమాలకు పాల్పడిన వారి వివరాలను తాసిల్దార్ కు విన్నవించారు, తాసిల్దార్ ఇరిగేషన్ శాఖ అధికారులకు వివరాలు అందించారు, అయినను ఇరిగేషన్ శాఖ అధికారులు సదరు రెడ్డిలతో కుమ్మక్కై ముదిరాజులను చెరువును ధ్వంసం చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరోపించారు. వెంటనే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఆదిశిలా క్షేత్రంలోముగిసిన బ్రహ్మోత్సవాలు

**మల్దకల్, డిసెంబర్ 17, (జనంసాక్షి):** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆది మధ్యాంత రహితుడు కలియుగ దైవం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం చక్రస్నానంతో ముగిశాయి. శ్రీ శేషదాసుల సన్నిధానం దీరేంద్ర దాస్ గృహంలో జరిగిన చక్రస్నాన కార్యక్రమానికి పలువురు భక్తులు హాజరయ్యారు. ఈనెల 5న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన ఘట్టాలు కళ్యాణోత్సవం తెప్పోత్సవం, మహారథోత్సవ కార్యక్రమాలకు దాదాపు లక్ష మందికి పైగా భక్తులు సందర్శించుకొని స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారుల. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, ధర్మాదాయ, పోలీసు శాఖ, గ్రామపంచాయతీ, వైద్య, రవాణా శాఖలు ప్రత్యేక శ్రద్ధతో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, మధుసూదనాచారి,



భీమసేన చారి, రమేష్, రవి, రాఘవేంద్ర దాస్, ప్రహ్లాదచారి, ప్రమోద్, ప్రసన్న, పట్వారి అరవిందరావు, శేషగిరిరావు, గట్టుమదు, నాగరాజు శర్మ, చంద్రశేఖరరావు, శశాంకదాస్, విష్ణు, బాబురావు వెంకోబారావు, సీతారాంరెడ్డి, మాదుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి



**మల్దకల్ డిసెంబర్17, (జనంసాక్షి):** అరాచక,దుర్మార్గ,నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని జోగులాంబ గద్వాల జిల్లా వీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజు కుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్య బట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి,వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, మోనేష్, జయసింహ రెడ్డి, నూర్ పాషా, వెంకటేష్, శేఖర్ నాయుడు, ఆంజనేయులు, పరుశరాముడు, తిరుమల్, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మహబూబ్డా నగర్ జిల్లా కేంద్రంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ ముడా చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, హన్వాడ మండలం అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహబూబ్ నగర్ మండలం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంబులయ్య, మూస నరేందర్, అన్వర్, కాడెం ఆంజనేయులు, పల్లి రవి, సుధాకర్, పాల సత్తి, రమేష్ నాయక్, కిషన్ పవార్, వర్ధ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**తాడూర్, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నాగర్ కర్నూలు మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశానుసరం ఇటీవల సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా పలుచోట్ల నిరసనలు తెలిపారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడురు మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాల్లో పార్టీ నాయకులు నలవెలి తిరుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బలగౌడ్, రాజు గౌడ్, పర్వతాలు, మశన, బాలకృష్ణ, శేఖర్ గౌడ్, లక్ష్మయ్య, రాములు, ఆంజనేయులు, యారకృష్ణయ్య, వెంకటయ్య, ప్రసాద్, కార్యకర్తలు అందరూ పెద్దయెత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సరీలపై నిర్లక్ష్యం వహించవద్దు



**చారకొండ, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** నర్సరీల్లో మొక్కలు పెంచే పనులను వేగంగా పూర్తి చేయాలని డిఆర్డిఓ చిన్న ఓబులేష్ అన్నారు. మండలంలోని సీర్సనగండ్ల, రామచంద్రాపురంలో మంగళవారం నర్సరీలను తనిఖీ చేసి, నర్సరీలో జరిగే పనులను పరిశీలించారు. పనుల్లో జాప్యం జరగకుండా వేగం పెంచి, త్వరగా పనులు పూర్తి చేయాలని నిర్వహకులకు సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రధానరహదారి వెంట ఇవేన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట ఎంపీడిఓ ఇసాక్ హుస్సేన్, ఎంపిఓ వెంకటయ్య, ఎపిఎం లక్ష్మణ్, ఉపాధి అధికారులు తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ చివరి నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేస్తాం

### ఎంపీడీవో రహ్మతుద్దీన్



**మాగనూరు డిసెంబర్ 17 (జనంసాక్షి) :** డిసెంబర్ నెల ఆఖరు వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేస్తామని ఎంపీడీవో రహ్మతుద్దీన్ అన్నారు, మంగళవారం మండలంలోని వడ్వాట్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రవి చేస్తున్న మొబైల్ యాప్ సర్వేను ఆయన పర్యవేక్షించారు, అర్హులైన నిరుపేదల వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు, అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నది

### ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జోన్-7 జోగులాంబ డిఐజి ఎల్.ఎస్.చౌహాన్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** పోలీసు కవాతు మైదానంలో జిల్లా పోలీసు సిబ్బందికి, కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం జోన్-7 జోగులాంబ డి ఐ జి ఎల్.ఎస్.చౌహాన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు ఆరోగ్య పోలీసు సిబ్బందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఈసీజీ, గుండె సంబంధిత పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదని, ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు తమ ఆరోగ్యంపై కూడా తగినంత శ్రద్ధ చూపాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలను పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించిన కేర్ హాస్పిటల్ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తు, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహిస్తూ పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. సిబ్బంది కోసం ఎలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి తో పాటు సిబ్బందిని డిఐజి అభినందిచారు. ఈ పరీక్షలతో పాటు ఆయా వైద్య నిపుణులు ప్రతి పోలీసు సిబ్బందికి వారి ఆరోగ్య స్థితిని వివరించి, తగిన సలహాలు, మార్గదర్శకాలు అందజేశారు. ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం, ఒత్తిడి నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, పోలీసు సిబ్బంది మరింత ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సూచనలు వైద్యులు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణా రెడ్డి, కేర్ హాస్పిటల్ డాక్టర్లు ప్రణీత్, కార్డియాలజిస్ట్ విశ్వనాథ్, ఆర్థో సర్జన్ జ్యోతి, ఆంకాలజీ సందేశ్, న్యూరో ఫిజిసియన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోనెల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పత్తి మహేందర్‌ల నియామకం

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మాలమహానాడు మహబూబ్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోనెల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పత్తి మహేందర్ లను నియమించి మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కోఆర్డినేటర్ బేకరీ వెంకటస్వామితో కలిసి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం అంబేద్కర్, పూలే ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ నిబద్ధతతో జాతి అబివృద్ధి కోసం ఐక్యత కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్. రాష్ట్ర నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను నడిపి ప్రారంభించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ మోతీనగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేష్ యొక్క నూతన ఆటో ను మంగళవారం మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి, స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజేతకు విన్నర్స్ ట్రోఫీని అందజేసిన ఎస్సై

**మల్దకల్ డిసెంబర్ 17(జనం సాక్షి)**గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో మల్దకల్ మండల విద్యార్థుల ఖో ఖో బాలికల విభాగంలో ఫైనల్ లో ఐజ మండలముపై గెలిచిజిల్లా స్థాయిలో మొదటి స్థానములో విజేతగా నిలిచి విన్నర్స్ ట్రోఫీని అందుకోవడము జరిగింది.వీరికి గద్వాల్ ఎస్సై కళ్యాణ్ కుమార్ విన్నర్స్ ట్రోఫీ అందజేశారు.మల్దకల్ మండల విజేతలను(క్రీడాకారులను క్రీడా ఉపాధ్యాయులు సుహాసిని,ఆనంద్,రత్నమాల,రజినీకాంత్ మొదలగు వారిని మండల విద్యాధికారి సురేష్, సెక్టోరల్ ఆఫీసర్ అంపయ్య ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## ముందస్తు అరెస్టు



**పాపన్నపేట, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** తమ సమస్యలను నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మండల గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్క్ స్టేడియం లో తలపెట్టిన సభకు వెళుతుంటే స్థానిక ఠాణా సిబ్బంది ముందస్తు అరెస్టు చేశారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : మ్యాకల్ భీమా



**కృష్ణ, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు, అని సారి కాదు అని కృష్ణ మండలం కున్సీ గ్రామ (ఉస్మానియా యూనివర్సిటీ) ఓయు విద్యార్థి నేత మ్యాకల్ భీమా అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ఫీజ్ రియాంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. సరైన సమయంలో స్కాలర్ షిప్స్,రియంబర్స్ మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది గురి అవ్వుతుంటే ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదన్నారు.అలాగే రైతు భరోసా ఫించన్ పెంపు వంటి హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రశ్నించే గొంతుక లను ప్రభుత్వం అణిచి వేస్తుందని అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.